టెట్ ఫలితాల విడుదల

ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం విడుదల చేశారు. పేపర్1లో 67.13 శాతం, పేపర్2లో 34.18 శాతం మంది అర్హత సాధించారని అధికారులు పేర్కొన్నారు. 2023తో పోలిస్తే పేపర్1లో 30.24 శాతం, పేపర్2లో 18.88 శాతం ఉత్తీర్ణత పెరిగిందని చెప్పారు.

04

— అక్షర దర్బార్, హైదరాబాద్

www.aksharadarbar.com
బుధవారం 12, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :110 | పేజీలు : 04 | వెల : 05

పీడీఎస్ @ వీరన్న

మొదట ఇద్దరు స్నేహితులతో కలిసి తన జిల్లాలో పీడీఎస్ రైస్ బిజినెస్

02

అతడిది ఉమ్మడి వరంగల్ పొరుగున ఉన్న జిల్లా. బిజినెస్ కుటుంబం. తండ్రితో పాటు రైస్ ఇండస్ట్రీలో స్థిరపడ్డాడు. ఈ క్రమంలో అధిక లాభాలనిచ్చే పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పీడీఎస్) రైస్ బిజినెస్ లోకి అడుగు పెట్టాడు. మొదట తన స్నేహితులైన ఇద్దరితో కలిసి ఈ బిజినెస్ చేశాడు. పీడీఎస్ రైస్ సేకరణ, ట్రాన్స్ పోర్టేషన్, ఇతర రాష్ట్రాల్లో అమ్మకంలో సుధీర్ఘ అనుభవం పొందాడు. ఇంకేముంది ఈ అక్రమ దందాకు అడ్డాగా తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సమీపంలోని గోదావరి ఒడ్డున గల మహారాష్ట్ర బార్డర్ ను ఎంచుకున్నాడు. ఇక్కడ తొలుత తమ జిల్లాకు చెందిన రైస్ ఇండస్ట్రీలోని ఓ వ్యాపారి భాగస్వామ్యంతో పీడీఎస్ రైస్ నిలువలకు భారీ కట్టడాలు చేశారు. ఇందులో దందా కొనసాగుతుండగా కొంత కాలం తర్వాత సదరు వ్యాపారికి తన భాగస్వామ్యాన్ని వదిలేసి ఇక్కడే సమీపంలో సొంతంగా తన అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించాడు. క్రమేణా తన పీడీఎస్ రైస్ ఇల్లీగల్ దందాను తెలంగాణలోని పలు జిల్లాలకు విస్తరించాడు. పీడీఎస్ రైస్ అక్రమ వ్యాపారానికి కేరాఫ్ గా మారాడు. అతడే వీరన్న. పీడీఎస్ రైస్ బిజినెస్ తో ప్రస్తుతం పీడీఎస్ వీరన్నగా పిలువబడుతున్నాడు. ప్రమాదంలో గాయపడి బెడ్ కే పరిమితమైన వీరన్న ఆచేతనావస్థలోనూ ఠాకూర్ సినిమాను తలపింప చేస్తున్నాడు. ఏసీఎఫ్ మాదిరిగా తెలంగాణలోని ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లా సహా తెలంగాణలోని వివిధ జిల్లాల్లో తన టీములు, నెట్ వర్క్ ను నిర్మించుకున్నాడు. దారులన్నీ వీరన్న డంప్ కే అనే విధంగా తెలంగాణలోని వివిధ జిల్లాల్లో గల ప్రతి గ్రామం, పట్టణం నుంచి రేషన్ బియ్యం నిలువలు అక్రమంగా రాష్ట్ర సరిహద్దులోని వీరన్న డంప్ కు చేరుతున్నాయి. ప్రతి నెల వందలాది వ్యాన్ల ద్వారా లక్షల క్వింటాళ్ల పీడీఎస్ రైస్ వీరన్న డంప్ లో దిగుతోంది.

- అక్షర దర్బార్, నిఘా విభాగం

- అక్రమ దందాకు తెలంగాణ, మహారాష్ట్ర బార్డర్ అనువైనదిగా గుర్తింపు
- కాళేశ్వరానికి కూతవేటు దూరంలోని బార్డర్ లో తొలుత ఓ వ్యాపారి భాగస్వామిగా దందా షురూ
- కొంతకాలం తర్వాత ఇక్కడే సొంతంగా తన సామ్రాజ్యం స్థాపన
- దందా విస్తరణకు తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ప్రత్యేక వ్యవస్థ
- ఆచేతనావస్థలోనూ ఠాకూర్ సినిమాను తలపించే రీతిలో బిజినెస్
- ఏసీఎఫ్ మాదిరిగా పల్లె, పట్టణంలో పనిచేస్తున్న నెట్ వర్క్

బడుల్లో వసతులేవి..?

03

కొత్త విద్యాసంవత్సరం స్టార్ట్ అయ్యింది. విద్యార్థులు బడిబాట పట్టారు. ఇలాంటి తరుణంలో పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన ప్రధాన సమస్యగా మారింది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో మొత్తం 21 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. సెకండరీ స్కూల్స్ 07 ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలలు.. 41 ఉండగా.. ప్రాథమికోన్నత పాఠశాలలు.. 8 ఉన్నాయి. ఒక కేజీబీవీ, ఒక టీఎస్ఎమ్ఎస్, ఒక రెసిడెన్షియల్ గురుకులం, బీసీ వెల్ఫేర్ గురుకులం పాఠశాలలు ఉన్నాయి. 21విద్యా కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన ఇప్పుడు ప్రధాన సమస్యగా మారింది. ఎక్కడి గొంగలి అక్కడే ఉందన్న చందంగా.. ప్రభుత్వాలు మారినా.. ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారడం లేదు. పారిశుధ్యలోపం తాండవిస్తోంది. ఇక కొన్ని పాఠశాలల్లో బాలికలకు శౌచాలయాలే కరువయ్యాయి. పాఠశాల మొత్తానికి కేవలం రెండు మూడు శౌచాలయాలే ఉండటంతో అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. హాస్టల్స్   లలో కూడా ఇదే తంతు కొనసాగుతున్నది. - అక్షర దర్బార్, కేసముద్రం

ఏపీలో కొలువైన టీడీపీ సర్కార్

- నాలుగోసారి సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం
- బాబు మంత్రివర్గానికి ప్రధాని అభినందనలు

04

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- మొదట ఇద్దరు స్నేహితులతో కలిసి తన జిల్లాలో పీడీఎస్ రైస్ బిజినెస్
- అక్రమ దందాకు తెలంగాణ, మహారాష్ట్ర బార్డర్ అనువైనదిగా గుర్తింపు
- కాళేశ్వరానికి కూతవేటు దూరంలోని బార్డర్ లో తొలుత ఓ వ్యాపారి భాగస్వామిగా దందా షురూ
- కొంతకాలం తర్వాత ఇక్కడే సొంతంగా తన సామ్రాజ్యం స్థాపన
- దందా విస్తరణకు తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ప్రత్యేక వ్యవస్థ
- ఆచేతనావస్థలోనూ ఠాకూర్ సినిమాను తలపించే రీతిలో బిజినెస్
- ఏసీఎఫ్ మాదిరిగా పల్లె, పట్టణంలో పనిచేస్తున్న నెట్ వర్క్

పీడీఎస్@వీరన్న

అక్షర దర్బార్, నిఘా విభాగం:

అతడిది ఉమ్మడి వరంగల్ పొరుగున ఉన్న జిల్లా. బిజినెస్ కుటుంబం. తండ్రితో పాటు రైస్ ఇండస్ట్రీలో స్థిరపడ్డాడు. ఈ క్రమంలో అధిక లాభాలనిచ్చే పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పీడీఎస్) రైస్ బిజినెస్ లోకి అడుగు పెట్టాడు. మొదట తన స్నేహితులైన ఇద్దరితో కలిసి ఈ బిజినెస్ చేశాడు. పీడీఎస్ రైస్ సేకరణ, ట్రాన్స్ పోర్టేషన్, ఇతర రాష్ట్రాల్లో అమ్మకంలో సుధీర్ఘ అనుభవం పొందాడు. ఇంకేముంది ఈ అక్రమ దందాకు అడ్డాగా తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సమీపంలోని గోదావరి ఒడ్డున గల మహారాష్ట్ర బార్డర్ ను ఎంచుకున్నాడు. ఇక్కడ తొలుత తమ జిల్లాకు చెందిన రైస్ ఇండస్ట్రీలోని ఓ వ్యాపారి భాగస్వామ్యంతో పీడీఎస్ రైస్ నిలువలకు భారీ కట్టడాలు చేశారు. ఇందులో దందా కొనసాగుతుండగా కొంత కాలం తర్వాత సదరు వ్యాపారికి తన భాగస్వామ్యాన్ని వదిలేసి ఇక్కడే సమీపంలో సొంతంగా తన అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించాడు. క్రమేణా తన పీడీఎస్ రైస్ ఇల్లీగల్ దందాను తెలంగాణలోని పలు జిల్లాలకు విస్తరించాడు. పీడీఎస్ రైస్ అక్రమ వ్యాపారానికి కేరాఫ్ గా మారాడు. అతడే వీరన్న. పీడీఎస్ రైస్ బిజినెస్ తో ప్రస్తుతం పీడీఎస్ వీరన్నగా పిలువబడుతున్నాడు. ప్రమాదంలో గాయపడి బెడ్ కే పరిమితమైన వీరన్న ఆచేతనావస్థలోనూ ఠాకూర్ సినిమాను తలపింప చేస్తున్నాడు. ఏసీఎఫ్ మాదిరిగా తెలంగాణలోని ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లా సహా తెలంగాణలోని వివిధ జిల్లాల్లో తన టీములు, నెట్ వర్క్ ను నిర్మించుకున్నాడు. దారులన్నీ వీరన్న డంప్ కే అనే విధంగా తెలంగాణలోని వివిధ జిల్లాల్లో గల ప్రతి గ్రామం, పట్టణం నుంచి రేషన్ బియ్యం నిలువలు అక్రమంగా రాష్ట్ర సరిహద్దులోని వీరన్న డంప్ కు చేరుతున్నాయి. ప్రతి నెల వందలాది వ్యాన్ల ద్వారా లక్షల క్వింటాళ్ల పీడీఎస్ రైస్ వీరన్న డంప్ లో దిగుతుంది.

స్పెషల్ నెట్ వర్క్

రెండు రాష్ట్రాల సరిహద్దులో కాళేశ్వరం సమీపాన మహారాష్ట్ర బార్డర్ కేంద్రంగా చాలా ఏళ్ల నుంచి పీడీఎస్ రైస్ వ్యాపారం నిర్వహిస్తున్న వీరన్న తెలంగాణలోని వివిధ జిల్లాల్లో తన దందా కోసం ప్రత్యేక వ్యవస్థ తయారు చేసుకున్నాడు. మొదట్లో ఈ వ్యాపారంలోకి దిగిన సమయంలో కొన్నేళ్లు ఆయన ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో పీడీఎస్ రైసును సేకరించిన సందర్భంగా బియ్యం వ్యాపారులతో విస్తృత పరిచయాలు ఏర్పడ్డాయి. బార్డర్ కేంద్రంగా తన అక్రమ దందాను ఆరంభించిన తర్వాత ప్లాన్ ప్రకారం తెలంగాణలోని వివిధ జిల్లాల్లో తన టీంలను రంగంలోకి దింపాడు. ఈ టీముల ద్వారా ఆయా ప్రాంతంలో పీడీఎస్ రైస్ అక్రమ బిజినెస్ కోసం వ్యాపారులతో డీల్ కుదుర్చుకున్నాడు. ఆ తర్వాత సదరు వ్యాపారుల చొరవతో ప్రతి గ్రామం, పట్టణంలో పీడీఎస్ రైస్ సేకరణ కోసం ఏజెంట్లు తయారయ్యారు. ప్రస్తుతం ఈ దందాలో ఊరుకో ఏజెంట్ ఉన్నాడంటే అతిశయోక్తి కాదు. ఆయా గ్రామం, పట్టణంలోని ఏజెంట్లు ప్రతి నెల సేకరిస్తున్న పీడీఎస్ రైస్ ను ఆయా ప్రాంతంలోని పీడీఎస్ రైస్ వ్యాపారులు ఒకచోటకు చేర్చి తమ వ్యాన్ల ద్వారా కాళేశ్వరం మీదుగా గోదావరి దాటించి మహారాష్ట్ర బార్డర్ లో గల వీరన్న డంప్ కు తరలిస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో సేకరించిన పీడీఎస్ రైస్ ను ఆయా ప్రాంతంలోని స్థానిక వ్యాపారి డెన్ కు చేర్చేందుకు ఏజెంట్లు వినియోగించే ఆటోలు, వీటి ద్వారా ఒకచోటకు చేరిన ఆ బియ్యం నిల్వలను రెండు రాష్ట్రాల సరిహద్దులోని డంప్ నకు తరలించేందుకు స్థానిక వ్యాపారులు ఉపయోగిస్తున్న వ్యాన్లు గాని ఈ ఏజెంట్లు, వ్యాపారులు సొంతంగా సమకూర్చుకున్నవే కావటం విశేషం. అక్రమ బిజినెస్ అయినందున రిస్క్ ఎందుకని ఈ దందాలో పీడీఎస్ రైస్ రవాణా కోసం అద్దెకు వాహనాలు సమకూర్చడానికి ఆటోలు, వ్యాన్ల యజమానులు పలు సందర్భాల్లో విముఖత వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు పీడీఎస్ రైస్ రవాణా సమాచారం లీకు కాకుండా ఉంటుందనే ఉద్దేశంతో ఏజెంట్లు, వ్యాపారులు అవసరమైతే బ్యాంకు నుంచి రుణాలు పొందటం ద్వారా సొంతంగా వాహనాలు కొనుగోలు చేసి ఈ దందాలో వాడుతున్నారు. అంతేకాదు క్షేత్రస్థాయిలో ఆటోలు, వ్యాన్లలో పీడీఎస్ రైస్ ను తమ వద్ద తమ వద్ద పనిచేసే వ్యక్తులతోనే లోడింగ్ అన్ లోడింగ్ చేయిస్తున్నారు. దీంతో నిర్దేశిత సమయంలో, అనుకున్న ప్రకారం గ్రామాలు, పట్టణాల నుంచి పీడీఎస్ రైస్ ను అక్రమంగా రవాణా చేస్తుండటంలో వ్యాపారులు సఫలీకృతం అవుతున్నారు. ఇలా పీడీఎస్ రైస్ అక్రమ దందాలో ప్రత్యేక వ్యవస్థ పనిచేస్తుంది.

సర్కారు భూముల రక్షణే ధ్యేయం

కాప్రా రెవెన్యూ ఇన్ స్పెక్టర్ శ్రీలక్ష్మి

ప్రభుత్వ భూమిలో హద్దులు నాటుతున్న సిబ్బంది

అక్షర దర్బార్, మేడ్చల్/కాప్రా/జవహర్ నగర్ : సర్కారు భూముల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని, ఎలాంటి అక్రమ కట్టడాలైన నేలమట్టం చేస్తామని కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను బుధవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చివేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో పేపర్ పై అక్రమంగా లేఅవుట్లు వేస్తూ రాత్రికి రాత్రే హద్దురాళ్ళు నాటుతున్న కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసీరాం, రవి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో మార్పులు

జవహర్ నగర్ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్

పుస్తకాలు అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్

అక్షర దర్బార్, మేడ్చల్/కాప్రా/జవహర్ నగర్ : చదువుతోనే సమాజంలో విప్లవత్మకమైన మార్పులు సంభవిస్తాయని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లో బుధవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని, ప్రభుత్వం పాఠశాలల్లో సకల వసతులు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు ఉమర్ పాల్గొన్నారు.

ఏసీబీ వలలో అసిస్టెంట్ కమాండెంట్

- రూ. 50 వేలతో అడ్డంగా బుక్

అక్షర దర్బార్, జోగులాంబ గద్వాల: అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దూకుడు పెంచారు. తాజాగా జోగులాంబ గద్వాల జిల్లాలో లంచావతారాలపై వల విసిరారు. లంచం పుచ్చుకుంటుండగా బీచుపల్లిలోని టీఎస్ఎస్ పీ పదవ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వాకన నరసింహస్వామిని, రిటైర్డ్ ఏఆర్ఎస్ఐ కటిక అబ్దుల్ వహాబ్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇదే పదవ బెటాలియన్ పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఎం గోవర్ధన్ నుంచి రూ.50 వేలు లంచం డిమాండ్ చేశారు. మౌఖిక విచారణలో గోవర్ధన్ కు అనుకూలంగా ఉండటానికి అసిస్టెంట్ కమాండెంట్ వాకన నరసింహస్వామి రూ.50 వేలు లంచం డిమాండ్ చేసి బుధవారం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారు. రిటైర్డ్ ఎస్సై ద్వారా అసిస్టెంట్ కమాండెంట్ తీసుకున్న రూ.50 వేలను రికవరీ చేశారు. అసిస్టెంట్ కమాండెంట్ నరసింహస్వామితో పాటు రిటైర్డ్ ఏఆర్ఎస్ఐ అబ్దుల్ వహాబ్ ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు.

ఉపాధ్యాయులు విద్యార్థులతో బాధ్యతగా వ్యవహరించాలి

అక్షర దర్బార్, నర్సంపేట: విద్యార్థులతో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ సూచించారు. బుధవారం పట్టణంలోని జెడ్పీఎస్ఎస్ మోడల్ యూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, హెచ్ఎంలు శాంతి కుమారి, ఎన్.సదాశివతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వెంగళ సంధ్య, దొమ్మాటి రమాదేవి, ఉపాధ్యాయులు పాత శ్యాంప్రసాద్, మామిళ్ల మురళి, ఎన్.నందగోపాల్, కుమారస్వామి, జెట్టి రవి, సురేందర్, శ్రీలత, సుజాత, వజ్రం, విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ అందజేస్తున్న వేముల సాంబయ్య గౌడ్

బడుల్లో వసతులేవి..?

స్కూళ్లలో మౌలిక వసతుల లేమి
పూర్తి కాని పెండింగ్ పనులు
భర్తీ కాని ఉపాధ్యాయ ఖాళీలు

అక్షర దర్బార్, కేసముద్రం : కొత్త విద్యాసంవత్సరం స్టార్ట్ అయ్యింది. విద్యార్థులు బడిబాట పట్టారు. సుమారు రెండు నెలల పాటు వేసవి సెలవులు తీసుకున్న విద్యార్థులు.. ఇప్పుడు చదువులమ్మ చెంతకు చేరుతున్నారు. ఇలాంటి తరుణంలో.. పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన ప్రధాన సమస్యగా మారింది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో మొత్తం 21 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. సెకండరీ స్కూల్స్ 07 ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలలు.. 41 ఉండగా.. ప్రాథమికోన్నత పాఠశాలలు.. 8 ఉన్నాయి. ఒక కేజీబీవీ, ఒక టీఎస్ఎమ్ఎస్, ఒక రెసిడెన్షియల్ గురుకులం, బీసీ వెల్ఫేర్ గురుకులం పాఠశాలలు ఉన్నాయి. 21 విద్యా కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన ఇప్పుడు ప్రధాన సమస్యగా మారింది. ఎక్కడి గొంగలి అక్కడే ఉందన్న చందంగా.. ప్రభుత్వాలు మారినా.. ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారడం లేదు. పారిశుధ్య లోపం తాండవిస్తోంది. ఇక కొన్ని పాఠశాలల్లో బాలిక లకు శౌచాలయాలే కరువయ్యాయి. పాఠశాల మొత్తానికి కేవలం రెండు మూడు శౌచాలయాలే ఉండటంతో అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. హాస్టల్స్ లో కూడా ఇదే తంతు కొనసాగుతుంది. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పెండింగ్ పనులు పూర్తి చేస్తారని అంతా ఆశించినా ఏమాత్రం కూడా పనులు పూర్తి కాలేదు. కొన్ని విద్యా కేంద్రాల్లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. పర్యవేక్షించే నాథుడు లేక, పట్టించుకునే ఆఫీసర్ లేక.. విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవులు పూర్తి చేసుకొని వచ్చే వరకు.. కనీస సదుపాయాలు కల్పిస్తారని అంతా భావించినా.. అలాంటి కార్యకలాపాలు ఎక్కడా పూర్తి కాలేదు. విద్యార్థులకు సమయానికి టెక్స్ట్ బుక్స్ ఇవ్వడం, తాగు నీటి వసతిని ఏర్పాటు చేయడం, ప్రతి తరగతి గదిలో బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేయడం, వర్షాకాలానికి గురికాకుండా.. పలు పాఠశాల భవనాలను రిపేర్ చేయించడం లాంటివి చేయాల్సి ఉంది. ఇక హాస్టల్స్ లో ఉండే విద్యార్థులకు సరైన టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాటు చేయడం, మహిళల రక్షణకు ప్రత్యేక చొరవ తీసుకోవడం, నూతనంగా వచ్చే విద్యార్థులకు ధైర్యం కల్పిస్తూ... వసతి గృహాల్లో మెరుగైన వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచడం, ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవడం, నిత్యం పర్యవేక్షణాధికారి రివ్యూ చేయడం లాంటివి చేస్తే.. విద్యార్థులకు మేలు చేసినవారు అవుతారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రోజులు గడిచినా పుస్తకాలు అందని ఘటనలు అనేకం చూశాం. ఈ ఏడాది అలాంటి పరిస్థితులు రిపీట్ కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మాట్లాడుతున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.జయరాం రెడ్డి

పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యనందించాలి

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.జయరాం రెడ్డి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యనందించాలని భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాం రెడ్డి అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఎన్ని కష్టాలు వచ్చినా పిల్లలు చదువును మధ్యలో ఆపకూడదని సూచించారు. బాలల చట్టాలకు సంబంధించి ఏదైనా న్యాయ సహాయం కావాలంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, కార్యదర్శి బల్లా మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, హెచ్ఎం లక్ష్మీ ప్రసన్న, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్, న్యాయవాదులు రత్నం కిరణ్, వేషాల అనిల్, నీలం ప్రశాంత్, రావుల రమేష్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశం వాయిదా..

కమిషనర్ విధానాన్ని నిరసిస్తూ వాకౌట్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అధికారులు రాకపోవడంతో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ ఏకపక్ష విధానాన్ని నిరసిస్తూ భూపాలపల్లి మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని మెజార్టీ కౌన్సిలర్లు బహిష్కరించారు. డబుల్ బెడ్ రూం నంబర్లు కేటాయించి, పట్టాలు రాని లబ్ధిదారులు తమకు డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని కమిషనర్ రాజేశ్వర్ ను కోరారు.

అధ్యాపకురాలికి సన్మానం..

అక్షర దర్బార్, మహాదేవపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ రజిత ను జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ అరుణ మాట్లాడుతూ జాతీయస్థాయి నాలెడ్జ్ రీసెర్చ్ అకాడమీ ఎడిటర్ గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకురాలిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ

తాడిచర్ల ప్రభుత్వాసుపత్రిలో కానరాని 24 గంటల వైద్యం

ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసరపు నరేష్

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని తాడిచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్యం అందడం లేదని ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసరపు నరేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం అక్షర దర్బార్ తో మాట్లాడుతూ మొదట్లో 24 గంటల వైద్యం అందించారని, ఇప్పుడు రాత్రి 9 అయ్యిందంటే చాలు ఆసుపత్రిని మూసి వేస్తున్నారని, గత మూడేళ్లుగా రెగ్యులర్ వైద్యాధికారి లేకపోవడంతో సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇన్చార్జీ వైద్యాధికారి ఉన్న వారంలో నాలుగు రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారని ఆరోపించారు. దీంతో రోగులకు సకాలంలోవైద్యం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిపై జిల్లా అధికారులు దృష్టి సారించకపోవడం వల్లే పరిస్థితి ఇలా దారుణంగా తయారయిందని, వైద్యం కోసం వచ్చే రోగుల పట్ల కూడా సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. రెగ్యులర్ సిబ్బంది సమావేశాలకు తప్ప మిగతా సమయంలో కనిపించడం లేదని, ఈ విషయమై కలెక్టర్ స్పందించి రోగులకు సకాలంలో మెరుగైన వైద్యం అందేలా చూడాలని నరేష్ కోరారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్

గత పాలకుల నిర్లక్ష్యంతోనే పరకాల ముంపు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : వర్షాకాలంలో పరకాల పట్టణంలోని ముంపు ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని వరద ముంపు ప్రాంతాలైన దామెర చెరువు మత్తడి, శ్రీనివాస కాలనీ కల్వర్టు, హుజురాబాద్ రోడ్డు, మాదారం కాలనీ, బంధం రోడ్ ప్రాంతాలను అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తాతో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం సందర్శించారు. ముంపు ప్రాంత ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల వైఖరి వల్లే పరకాల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ముందుచూపు లేకుండా సంపాదనే ధ్యేయంగా పనులు చేపట్టడం వల్ల చినుకు పడితే చాలు కాలనీలు నీట మునిగి పోతున్నాయని ఆరోపించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అధికారులను అప్రమత్తం చేసేందుకే తాను ముంపు ప్రాంతాలను సందర్శించడం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

సర్కార్ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పరకాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మధు అధ్యక్షతన యూనిఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ వీవీ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ కె.నరసింహా, ఎంఈవో రమాదేవి పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఏపీలో కొలువు తీరిన టీడీపీ సర్కార్

- నాలుగోసారి సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం
- బాబు మంత్రివర్గానికి ప్రధాని మోడీ అభినందనలు

అక్షర దర్బార్, అమరావతి: ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయన చేత ప్రమాణం చేయించారు. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ చంద్రబాబును ఆత్మీయ ఆలింగనం చేసుకుని అభినందించారు. అనంతరం ఏపీ మంత్రిగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. కొణిదెల పవన్‌కల్యాణ్ అనే నేను అని ఆయన అనగానే అభిమానుల కేరింతలతో సభా ప్రాంగణం మార్మోగింది. మరోవైపు పవన్ ప్రమాణం చేస్తుండగా ఆయన సోదరుడు మెగాస్టార్ చిరంజీవి ప్రేమగా ఆయన్నే చూస్తూ మురిసిపోయారు. ఆ తర్వాత ఏపీ మంత్రిగా టీడీపీ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ రెండోసారి ప్రమాణం చేశారు. ఆయన ప్రమాణం చేస్తుండగా సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ సంతోషంగా చప్పట్లు కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు.

సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబు

- మంత్రులు...

పవన్ కల్యాణ్, నారా లోకేశ్ ప్రమాణ స్వీకారం అనంతరం మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు 24 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో పవన్ కళ్యాణ్, నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, పి.నారాయణ, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, నిమ్మల రామానాయుడు, ఎన్ఎండీ ఫరూక్, ఆనం రామనారాయణరెడ్డి, పయ్యావుల కేశవ్, అనగాని సత్య ప్రసాద్, కొలుసు పార్థసారథి, బాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, కందుల దుర్గేష్, గుమ్మడి సంధ్యారాణి, బి.సి.జనార్దన్‌రెడ్డి, టి.జి.భరత్, ఎస్.సవిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాస్, రామ్‌ప్రసాద్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

- ప్రధాని అభినందనలు

ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ప్రధాని మోదీని చంద్రబాబు, పవన్‌కల్యాణ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వేదికపై ఉన్న అందరినీ పేరుపేరునా ప్రధాని మోదీ పలకరించారు. ప్రధాని, గవర్నర్‌తో కలిసి నూతన మంత్రివర్గం గ్రూప్ ఫొటో తీయించుకున్నారు. ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ జ్ఞాపిక అందించారు. వేదికపై మెగాస్టార్ చిరంజీవి, పవన్‌తో కలిసి ప్రధాని మోదీ ప్రజలకు అభివాదం చేశారు. ఏపీలో నూతన ప్రభుత్వ ఏర్పాటుపై ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యానని పేర్కొన్నారు. సీఎంతో పాటు ప్రమాణం చేసిన మంత్రులందరికీ అభినందనలు తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏపీ కీర్తిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, రాష్ట్ర యువత ఆకాంక్షలు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని చెప్పారు.

పూజలు చేస్తున్న వేద పండితులు

సరస్వతి శిశు మందిర్ లో యాగం

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో బుధవారం సరస్వతి యాగం నిర్వహించారు. విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని పాఠశాలలో గణపతి లక్ష్మి, సరస్వతి హవనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సిద్ధాంతి మాదుగుల చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల సహాయ కార్యదర్శి చిలికేసి చక్రధర్, కోశాధికారి కృష్ణారావు, సభ్యులు పూర్ణచందర్, సరోజన, ప్రవీణ్, సంతోష్, సలహాదారు అంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఎంపీపీ రాణి బాయి, జడ్పిటిసి గుడాల అరుణ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు జోదు రాజమ్మ, ప్రధాన ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, శ్రీలత, లచ్చయ్య, రమేష్, అనిల్ కుమార్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందిస్తున్న కలెక్టర్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం ఘన్ పూర్ మండలం మైలారం జిల్లా పరిషత్ పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుదొడ్ల నిర్మాణాలు, హ్యాండ్ వాష్ ప్లాట్ ఫారాలు, మంచినీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పన పనులను చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఈవో రాంకుమార్, డీఆర్డీవో, నరేష్, ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ రాజ్ ఏఈ, డీఈలు తదితరులు పాల్గొన్నారు.

టెట్ ఫలితాల విడుదల

ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం విడుదల చేశారు. హైదరాబాద్లో ఆయన ఈ ఫలితాలను ప్రకటించారు. మొత్తం 2,86,381 మంది అభ్యర్థులు ఇందుకోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. పేపర్-1పరీక్షకు 85,996 అభ్యర్థులు హాజరుకాగా, 57,725 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. పేపర్-2కు 1,50,491 మంది హాజరయ్యారని, వారిలో 51,443 అభ్యర్థులు అర్హత సాధించారని అధికారులు వివరించారు. పేపర్-1లో 67.13 శాతం, పేపర్-2లో 34.18 శాతం మంది అర్హత సాధించారని అధికారులు పేర్కొన్నారు. 2023తో పోలిస్తే పేపర్-1లో 30.24 శాతం పేపర్-2లో 18.88 శాతం ఉత్తీర్ణత పెరిగిందని చెప్పారు. ఫలితాలను https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని వివరించారు.

- కీలక నిర్ణయాలు

పేపర్-1లో ఉత్తీర్ణులైన వారు ఒకటి నుంచి ఐదుంటి తరగతులకు బోధించే ఎస్జీటీ పోస్టులకు, పేపర్-2కు అర్హత సాధించిన అభ్యర్థులు ఆరు నుంచి 8వ తరగతి వరకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హులు. మరోవైపు టెట్ దరఖాస్తుల సమయంలో ఎన్నికల కోడ్ కారణంగా పరీక్ష అర్జీ ఫీజు తగ్గింపుపై నిర్ణయాన్ని ఎన్నికల కమిషన్ అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో అర్జీదారులకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టెట్-2024లో అర్హత సాధించిన వారికి వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు కల్పించింది. అదేవిధంగా ఇప్పుడు అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డీఎస్సీకి అప్లై చేసుకునే అవకాశాన్ని తెలంగాణ సర్కార్ ఇచ్చింది. డీఎస్సీ ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తెలంగాణ సర్కార్ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఇవాళ విడుదల చేసిన టెట్ ఫలితాల్లో కొత్తగా ఉత్తీర్ణులైన వారికి డీఎస్సీ రాసే అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే డీఎస్సీ దరఖాస్తు గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించింది. డీఎస్సీకి ఇప్పటివరకు దాదాపు 2.35 లక్షల మంది అర్జీ చేసుకున్నారు. ఈ పరీక్షలు జులై 17 నుంచి 31 వరకు జరగనున్నాయని అధికారులు తెలిపారు.

విత్తన, ఎరువుల దుకాణాల్లో తనిఖీ నిర్వహిస్తున్న జేడీ

ఎరువుల దుకాణాల్లో జేడీ తనిఖీ

అక్షర దర్బార్, మహాదేవపూర్: పలిమేల మండలంలోని విత్తన ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరాజు బుధవారం తనిఖీలు చేశారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులను గోదాంలో ఉన్న స్టాకును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. రాత్రి వేళల్లో విడిగా విత్తనాలు తెచ్చి విక్రయించే వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ శాఖ అధికారులు మహేష్, పృథ్వీరాజు ఉన్నారు.